మన రాజధాని హైదరాబాద్‌లో రాణిగారితో ఈ రాజు గారు కొలువు చేస్తారు.

ఈ విధముగా వ్రాసి నవ్వుకొని లెటర్ ముగించాడు శరత్.

సరిత వ్రాసే లెటర్ కోసం ప్రతిరోజు ఆశతో ఎదురు చూస్తున్నాడు. పదిరోజులు తర్వాత ఆమెనుంచి లెటర్ ఆనందముగా అందుకున్నాడు.

డియర్ శరత్,

నిన్ను వివాహము చేసుకోవాలని ఏ నాడూ ఆలోచించ లేదు. జీవితము ఆనందముగా సరదాగా గడపటము నా హాబీ. మా పెద్దవాళ్ళు ఆడపిల్లలకు ఎక్కువగా డబ్బులు యివ్వరాదనే తత్వం గల వాళ్ళు. నా సరదాలు తీర్చుకోవాలంటే నాకు ఎవరో ఒకరు బాయ్‌ఫ్రెండ్ ఉండాలి. అట్టి వారిలో నాకు నీవు నచ్చావు. సాధారణముగా అబ్బాయిలు అమ్మాయిలకు ఎక్కువ డబ్బు గొప్ప కోసం ఖర్చు పెడతారు. అందుకే నేను నీకు లెటర్స్ వ్రాసి నీతోపాటు సరదాలు తీర్చుకున్నాను. ఈ విషయులలో నీకు పెద్ద నిరాశ కల్గించినందుకు రియల్లీ అయామ్ సారీ శరత్.

శుభవార్త: నాకు మా కంపెనీ మేనేజర్ సూరిబాబుతో మా వాళ్ళు మేరేజ్ సెటిల్ చేశారు. వెడ్డింగ్ డేట్ బహుశ వచ్చే నెల 5 వ తారీఖు కావచ్చును. వెడ్డింగ్ కార్డ్ వేయించగానే నీకు మొట్ట మొదటా కార్డు పంపించుతాను. నీవు తప్పక రావాలి సుమా.

ప్రెజంటేషన్స్ ఏమీ తీసుకు రాకర్దు. ఎందుకు అంటే నా సరదాలుకోసం నీవు ఖర్చు పెట్టిందే నీ విచ్చిన పెళ్ళికానుక.

ఓ కే. గుడ్ బై మై ఫ్రెండ్

సరిత.

శరత్‌కు ఏమీ అర్ధం కానట్లయి అయోమయముగా ఆ ఉత్తరాన్ని మొదటినుంచి చివర దాక పదే పదే చదివాడు. ఒకవేళ సరిత తనను ఫూల్‌ను చేయుటానికి అలా వ్రాసిందేమో ననుకో సాగాడు. నిరాశముగా ఆ లెటర్‌ను తిరిగి కవర్‌లో ఉంచుతూ,

★

# పాప కోసం

★

రచన :

— ఋషి శ్రీ కోరా. —

“మీ మాట కాదంటున్నందుకు మన్నించండి నాన్నా! నేను వెళ్తున్నాను.” సూట్‌కేస్‌ను తీసుకొని తండ్రీ కూతుళ్ళ సంబంధాన్ని కట్ చేసుకొని తను వలచిన వానితో మిగిలిన జీవితాన్ని గడపాలనే ఉద్దేశంతో పుట్టింటి గడప దాటింది సౌమ్య.

స్టేషన్‌లో సౌమ్య రాక కోసం ఎదురు చూస్తున్నాడు భానుమూర్తి.

“నా చివరి ప్రయత్నం వ్యర్ధమైంది భానూ!”

“బాధ పడకు సౌమ్యా! మనం అనుకున్నట్లుగానే మా ఇంట్లో కూడా మన పెండ్లికి అభ్యంతరం తెలిపారు. నా ఆస్తి నాకు పంచి ఇచ్చారు. దాని మీద పదివేలు రావచ్చు. ఎలాగోలా బ్రతకొచ్చు”

“ఏమిటో భానూ! నాకు భయంగా ఉంది.”

“నువ్వు ధైర్యంగా ఉండు సౌమ్యా! బండికి టైమవుతోంది. టికెట్స్ తీసుకొస్తానంటూ” వెళ్ళాడు భానుమూర్తి.

హైదరాబాద్ చేరారు. రిజిస్టర్ మారేజ్ చేసుకొని యాదగిరిగుట్ట కెళ్ళి దేవుని దర్శించారు. నగరంలో ఇల్లు దొరకాలంటే మాటలా? హోటల్లో రూం తీసుకున్నారు. చూడాల్సినవన్నీ చూశారు.

ఎలాగైతే నేం ఊరి బయట ఓ ఇల్లు దొరికింది.

ఆ చిన్న గదికి ఎనభైరూపాయలు అద్దె అంటే ఆశ్చర్యపడి “అంత అద్దెటండీ” అన్నది.

“ఎనభైరూపాయలకు అంతకంత ఇల్లివ్వటాన్కి ఇదేం మువ్వాళ్ళ కాదు.”

“ఆ! అన్నట్లు మర్చిపోయాను, నేను మా ఊరెళ్ళి మనకు రావలసిన డబ్బులు తీసుకొస్తాను, నువ్వు జాగ్రత్త”

“ఈ రోజే వెళ్ళాలా! రెండురోజులాగి వెళ్ళొచ్చు

కదా? నేనొక్కదాన్ని ఉండాలంటే... ఇరుగుపొరుగు వాళ్ళు కూడా పరిచయం కాలేదు.''

"మరేం ఫర్వాలేదు సౌమ్యా! రెండు మూడు రోజుల్లో వచ్చేస్తాగా."

"రెండు రోజులాగి వెళ్తే మీ సొమ్మేం పోతుందండీ?

"తెచ్చిన డబ్బు అయిపోవస్తోంది. మరేం ఫర్వాలేదు సౌమ్యా! వెళ్ళొస్తాను" అంటూ బయలుదేరాడు భానుమూర్తి.

మూడు రోజులూ మూడు యుగాల్లా గడిపింది సౌమ్య

"ఏమన్నారండీ, మీ ఇంట్లో వాళ్ళు"

"ఏమంటారు, నా డబ్బు నాకిచ్చి పొమ్మంటారు" వాళ్ళకు ఏ మాత్రం ప్రేమాప్యాయతలు లేవు సౌమ్యా.

ఓ సినిమాహాలుకు దగ్గరలో కిళ్ళీ షాపు పెట్టాడు భానుమూర్తి. రోజుకు మూడు, నాలుగొందల దాకా అమ్ముతున్నాడు. రోజులు సుఖంగా దొర్లిపోతున్నాయి.

సంవత్సరం తిరక్కుండానే ఓ పాప పుట్టింది. సుమతి అని పేరు పెట్టారు. పాపకు ఏ లోటూ లేకుండా అల్లారు ముద్దుగా పెంచుకున్నారు కాల గర్భంలో మూడు సంవత్సరాలు దొర్లిపోయాయి.

భానుమూర్తిలో అనుకోని మార్పులు చాలా వచ్చాయి. రెండవ ఆట వదిలేంతవరకూ షాపు తీసే ఉండటం చేత, చెడు స్నేహాలకు అలవాటు పడ్డాడు. ఏ రోజు వచ్చిన డబ్బు ఆ రోజే తాగుతూ, పేకాటకూ పెడ్తున్నాడు. రోజూ తెల్లవారే ముందు కానీ ఇంటికి చేరడు

భానుమూర్తిలోని ఈ మార్పుకు తల్లడిల్లిపోయింది సౌమ్య. తనెంతో మంచి భర్తను పొందాననుకుంటున్న సౌమ్యకు నిరాశ, నిస్పృహాలే ఎదురయ్యాయి.

సౌమ్య భానుమూర్తిని మార్చాలని శతవిధాల ప్రయత్నించింది. కానీ తనవల్ల కాలేదు.

నాలుగైదు నెలల్లో డబ్బంతా ఖర్చు చేసాడు. వ్యసనాలకు బానిసయ్యాడు. కొట్టు అమ్మి ఆ డబ్బు కూడా మంచి నీళ్ళలా వాడాడు.

దొరికినంత వరకూ అప్పు తెచ్చాడు. చివరకు సౌమ్య నగలమీద పడ్డాడు.

రాత్రి పదకొండు కావస్తోంది.

సౌమ్య "తన జీవితం ముందు ముందు ఎన్నెన్ని మెలికలు తిరుగుతుందో, తన భవిష్యత్ ఎలాగుంటుందో" అని ఆలోచిస్తూ భానుమూర్తి రాక కోసం ఎదురు చూస్తోంది, తనకేమీ పట్టనట్లు హాయిగా నిద్ర పోతోంది పాప.

"సౌమ్యా!.. సౌమ్యా!!" అంటూ తలుపుమీద బాదుతున్నాడు భానుమూర్తి.

"ఈ రోజు తన భర్త త్వరగా ఇంటికి వచ్చాడన్న ఆనందంతో గబగబా వెళ్ళి తలుపు తీసింది.

"సౌమ్యా! ఓ యాభై ఉంటే ఇవ్వు! ఊ! త్వరగా..." తూలుతున్నాడు భానుమూర్తి.

"డబ్బులా? నా దగ్గరెక్కడివండీ?"

"లేవా?"

"నిన్ననే గదండీ ఉన్న ఇరవై రూపాయలూ తీసు కెళ్ళారు!" మౌనంగా గోడకు ఆనుకుంది సౌమ్య.

"ఈ రోజు కిది చాలంటూ" మెడలోని గొలుసు లాక్కెళ్ళాడు భానుమూర్తి.

అలా రెండు, మూడు రోజుల్లో ముక్కు పుడకతో సహా సౌమ్య ఒంటి మీది నగలన్నీ మాయమయ్యాయి. తరువాత సౌమ్యను కొట్టటం మొదలెట్టాడు.

సౌమ్యకు జీవితం మీద విరక్తి కల్గింది. బ్రతకటం అనవసర మనిపించింది. పాపను నిద్ర పుచ్చి, శాశ్వతంగా ఈ లోకం నుంచి దూరంగా పోవాలని గడప దాటింది సౌమ్య పది అడుగులు వేసింది.

వెనుక నుంచి 'అమ్మా! అమ్మా!' అని ఏడుస్తూ పాప వస్తోంది.

నిండుగా నూరేళ్ళూ బ్రతకవలసిన పాప జీవితం, భవిష్యత్తును తలచుకొని, కన్న ప్రేమను చంపుకో లేక అడుగు ముందుకు వేయలేక పోయింది సౌమ్య.

★

"కథాంజలి"లో వెలువడే కథలన్నీ కేవలం కల్పితము. ఎవరినీ ఉద్దేశించి వ్రాసినది కాదు. రచయితల రచనలకు మేము ఏమాత్రము బాధ్యులు కాదు. —సంపాదకుడు.